# AIIMS Bibinagar observed Gynecologic Cancer awareness month

## కేన్సర్‌పై అవగాహన




**మాట్లాడుతున్న డైరెక్టర్ వికాస్ భాటియా**

బీబీనగర్ : ఎయిమ్స్ వైద్య కళాశాలలో సోమవారం గైనకాలజీ కేన్సర్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ వికాస్ భాటియా మాట్లాడుతూ సెప్టెంబర్‌ను గైనకాలజీ కేన్సర్ అవగాహన మాసంగా చేపడుతున్నట్లు తెలిపారు.అందులో భాగంగా గైనకాలజికల్ కేన్సర్ నివారణ, ముందస్తు నిర్ధారణపై ప్రజలకు వివరించటున్నట్లు చెప్పారు. అలాగే గర్భాశయ, వంశపారంపర్య కేన్సర్ సిండ్రోమ్‌ల గురించి చర్చించా రు. జన్యుపరంగా కేన్సర్ ఉన్న వ్యక్తుల్లో ప్రమాదాన్ని తగ్గించే వ్యూహాలు, షెడ్యూల్‌తో కూడిన కరపత్రాలను విడుదల చేశారు. సెప్టెంబర్ నె లంతా ఉచిత గర్భాశయ కేన్సర్ స్క్రీనింగ్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎయిమ్స్ డీన్ రాహుల్‌నారంగ్, సూపరింటెండెంట్ నీరజ్‌అగర్వాల్, డాక్టర్ శ్యామల పాల్గొన్నారు.

**Source**: Sakshi **Dated**: 06-09-2021

# గైనకాలజిక్ కేన్సర్‌పై అవగాహన అవసరం

బీబీనగర్, న్యూస్‌టుడే: గైనకాలజిక్ కేన్సర్‌పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఎయిమ్స్ డైరెక్టర్ డాక్టర్ వికాస్ భాటియా తెలిపారు. సోమవారం బీబీనగర్‌లోని ఎయిమ్స్ ఆసుపత్రిలో అబ్‌స్ట్రిక్ అండ్ గైనకాలజీ విభాగాల ఆధ్వర్యంలో నిర్వహించిన గైనకాలజిక్ కేన్సర్‌పై నిర్వహించిన అవగాహన సదస్సులో మాట్లాడారు. గైనకాలజిక్ కేన్సర్‌కు తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై అందరికి అవగాహన కల్పించాల్సిన బాధ్యత సంబంధిత విభాగం వైద్యులపై ఉందన్నారు. నెల రోజులపాటు నిర్వహించనున్న ఆన్‌లైన్ సీఎంఈని ప్రారంభించారు. అనంతరం సంబంధిత ప్రచార కరపత్రాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో డీఎన్ రాహుల్ నారంగ్, పర్యవేక్షకుడు నీరజ్ అగర్వాల్, డాక్టర్ శ్యామల, కల్యాణి, తదితరులు పాల్గొన్నారు.




అవగాహన సదస్సులో మాట్లాడుతున్న డైరెక్టర్ వికాస్ భాటియా

**Source:** Eenadu **Dated:** 06-09-2021

# అవగాహనతోనే క్యాన్సర్ నివారణ

- ఎయిమ్స్ డైరెక్టర్ వికాస్ భాటియా

బీబీనగర్, సెప్టెంబర్ 6 : అవగాహనతోనే క్యాన్సర్ నివారణ సాధ్యమవుతుందని ఎయిమ్స్ డైరెక్టర్ వికాస్ భాటియా అన్నారు. సోమవారం మండలంలోని బీబీనగర్ ఎయిమ్స్‌లో ప్రసూతి, గైనకాలజీ విభాగం ఆధ్వర్యంలో గైనకాలజికల్ క్యాన్సర్ నివారణ, స్క్రీనింగ్‌పై సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్యాన్సర్‌పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు సెప్టెంబర్ మొత్తం వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గర్భాశయ క్యాన్సర్ స్క్రీనింగ్, హెచ్‌పీవీకి వ్యతిరేకంగా టీకాలు వేయడం, వంశపారంపర్య క్యాన్సర్ సిండ్రోమ్స్ వంటి వాటిపై అవగాహన కల్పించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో డీన్ ప్రొఫెసర్స్ డాక్టర్ రాహుల్ నరంగ్, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ నీరజ్ అగర్వాల్, డాక్టర్లు, ప్రొఫెసర్లు, నర్సింగ్ అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న భాటియా

**Source:** Namaste Telangana **Dated:** 06-09-2021